# నాగార్జున సాగర్

## మధురస్మృతుల ప్రత్యేక సంచిక



నాగార్జున కళాభారతి ప్రచురణ

*With best compliments from...*

# Ch.Shyam Sundar Reddy

**Cell:9440728003, Ph:23893706, 65797174**
**E.mail:shyam_4777@yahoo.co.in**



# GODAVARI DEVELOPERS

**Construction of Independent Bunglows**

**Opposite Lane to Sathavahana High School,**
**HMT Sathavahana Nagar, Kukatpally,**
**Hyderabad - 500 072.**

# నాగార్జున సాగర్ మధుర స్మృతులు

నాగార్జున కళాభారతి ప్రచురణ

# నాగార్జున సాగర్ మధుర స్మృతులు

మొదటి ముద్రణ : ఆగస్ట్, 2012

ధర : 100/-

ప్రచురణ : నాగార్జున కళాభారతి పబ్లికేషన్స్
ప్లాట్ నెం. 2, స్వగృహ అపార్ట్‌మెంట్, 'సి' బ్లాక్,
భాగ్యనగర్ కాలనీ,
కె.పి.హెచ్.బి. ఎదురుగా, కూకట్ పల్లి,
హైదరాబాద్ – 500 072
మొబైల్ : 9390085292

ముఖ చిత్రం : నిర్మాణంలో నాగార్జునసాగర్,
ఫోటో కర్టెసీ, ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా

ముద్రణ : అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్,
హైదరాబాద్ – 500 028
ఫోన్ : 23391364
E mail : anupamaprinters@yahoo.co.in

# నా మాట

నాగార్జునసాగర్ - సప్తాక్షర సంచయం, తీయని మాటలు, కమ్మని కలయిక, యింపు సొంపైన పదలాలిత్యం, రసమయమై, రాగమయమై, రంజిల్లే మధురాతి మధురమైన పేరు.

కాలగర్భంలో అణగి, మణిగిపోయిన యుగ యుగాలనాటి ఆంధ్రజాతి ఔన్నత్యాన్ని, ఆంధ్ర యశస్సును, ఆంధ్రశోభను పారద్రోలి దేశాన్ని సుభిక్షం చేసి సిరిసంపదలు చేకూర్చిన దివ్యనామమిది.

2000 వేల సంవత్సరాల క్రితం కృష్ణానదీ తీరాన ప్రాచీన ఆంధ్ర ఇక్ష్వాకుల సామ్రాజ్య రాజధాని నగరం విజయపురిలో మహా విశ్వవిద్యాలయం స్థాపించి, చైనా, జపాన్, కొరియా, శ్రీలంక మొదలైన దేశదేశాల నుంచి విజ్ఞులను, విద్యార్థులను, యాత్రీకులను ఆకర్షించి విద్యగరిపిన బౌద్ధ మతాచార్యుడు ఆచార్య నాగార్జునుని పేర నిర్మించిన 20వ శతాబ్దపు అద్భుతం నాగార్జున సాగర్ డ్యామ్.

1955 వ సంవత్సరం, డిసెంబర్ 10వ తేదీన పండిత జవహర్‌లాల్ నెహ్రూ, నాగర్జునసాగర్‌కు శంకుస్థాపన చేయడం, ఆగస్ట్ 4, 1967 న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కుడి, ఎడమ కాలువలలోకి నీళ్ళు వదిలిన చారిత్రక ఘట్టాలు అందరికీ తెలుసు. అంతకు ముందు నాగార్జున సాగర్‌ని శంకుస్థాపన వరకూ తీసుకొచ్చిన ప్రముఖులో ముఖ్యులు, నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి, ప్రాజెక్టు కోసం ఉద్యమం సాగించి, సొంత డబ్బు లక్షన్నర ఖర్చుచేసి, సాధించి ప్రాజెక్టుల ప్రసాద్‌గా వాసికెక్కిన ముక్త్యాల సంస్థానం చివరి రాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్‌గారి గురించి ఈ తరం వారికి తెలీదు. వారికి ఉద్యమంలో సహకరించిన డాక్టర్ కె.యల్. రావు, మోటూరి సత్యనారాయణ, వావిలాల గోపాలకృష్ణయ్య, నార్ల వెంకటేశ్వరరావు, ముళ్ళపూడి రామనాథం, ఏటూరి సీతాపతి, వారణాసి జ్వాలా నరసింహం, గొర్రెపాటి మొదలైన వారు చేసిన ఎనలేని కృషి తెలీదు.

శంకుస్థాపన తర్వాత కేవలం పదేళ్ళలో ఇప్పటివలె యంత్రసామగ్రి అందుబాటులోలేని ఆ కాలంలో మానవ వనరులే ఆధారంగా, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, ఆఫీసు సిబ్బంది, ప్రాణాలు త్యాగం చేసి నిర్మించిన అద్భుత కట్టడం నాగార్జునసాగర్ డ్యామ్.

ఇప్పటిలాగా అప్పుడు రాజకీయ నాయకుల జోక్యం, కాంట్రాక్టర్ల పెత్తనం లేదు. నీతి, నిజాయితీలే ఊపిరిగా జీవించిన ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్మాణం సాగింది. ఎల్. వెంకటకృష్ణ అయ్యర్, జి.ఏ. నరసింహారావు, డి.వి.రావు, మీర్ జాఫర్ ఆలీ, ఏ.పి. రంగనాథ స్వామి వంటి చీఫ్ ఇంజనీర్లు పద్మశ్రీ ఎ.ఆర్. చలానీ, మేజర్ రంగస్వామి వంటి మిలటరీ ఇంజనీర్లు, ఇంకా వందలకొద్దీ ఇంజనీర్లు నిబద్ధతతో ఎండా, వానా, చలి వంటివి లెక్క చెయ్యకుండా అహోరాత్రులు శ్రమించి నిర్మించిన త్యాగఫలం నాగార్జున సాగర్ డ్యామ్.

దాదాపు 160 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, కూలీలు నిర్మాణ సమయంలో జరిగిన ప్రమాదాలలో తీవ్రంగా గాయపడడం, చనిపోవడం జరిగింది.

ముఖ్యంగా 1958లో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా నాగార్జున సాగర్ వచ్చి, 1963 లో ఛీఫ్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందిన స్వర్గీయ ఎ.పి. రంగనాథస్వామి, డ్యామ్ నిర్మాణ సారధ్యం అనితర సాధ్యం. నూటికి నూరు పాళ్ళు నిఖార్సయిన ఇంజనీర్. ఆయన పదవీ విరమణ చేసేనాటికి స్వంతకారు గూడా లేని నిరాడంబరుడు. ఆయన శత జయంతి ఈ సంవత్సరం మే (1911-2011) ఆయన గురించి ప్రత్యేకంగా ఒక పుస్తకం వెలువడవలసిన అవసరం వుంది.

నాగార్జున సాగర్ నిర్మాణంలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఎందరికో ఇప్పటికీ ఎక్కడా స్వంత ఇల్లు కూడా లేని పరిస్థితి వాస్తవం. కొందరు డ్యామ్ కాలనీలో ప్రభుత్వానికి అద్దె చెల్లిస్తూ జీవిత చరమాంకంలో కాలం గడుపుతున్నారు.

పదకొండు లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం వరకు తట్టుకునే విధంగా నాగార్జున సాగర్ డ్యామ్ డిజైన్ చేయబడింది. 2009 లో ఇరవై రెండు లక్షల క్యూసెక్కుల ఉధృతమైన నీటి ప్రవాహం నమోదైనప్పుడు, డ్యామ్ భద్రత గురించి అనుమానాలు చెలరేగి, ఏదైనా ప్రమాదం జరుగుతుందని ప్రభుత్వం హడలిపోయింది. కాని యాభై ఏళ్ళ తర్వాత గూడా ఉక్కు ముక్కలా నిలబడిన డ్యామ్ అప్పటి ఇంజనీర్లు, కాంట్రాక్టర్ల నీతి, నిజాయితీలకు నిదర్శనం.

విచారించదగిన విషయం ఏమిటంటే అప్పటి నాగార్జున సాగర్ నిర్మాణంలో ఎంతో అవినీతి జరిగిందనీ, కాంట్రాక్టర్లు స్వయం అభివృద్ధికి దండుకొని, వందల కోట్లు గడించారనీ ఇమ్మోరల్ కాంట్రాక్టులు నాగార్జున సాగర్‌తోనే మొదలయ్యాయని, కొందరు కుహనా మేధావులు విమర్శిస్తుంటారు. అప్పటికి వారు పుట్టిగూడా వుండరు. గాలి కబుర్లు ఆధారంగా పత్రికల్లో వ్యాసాలు రాస్తూ బురద జల్లుతుంటారు. ఇప్పటి ప్రాజెక్టులలో జరుగుతున్న అవినీతికి, నాగార్జునసాగర్‌కి ముడి పెట్టడం అంటే తాత బొడి గుండికి, మొకాలికి ముడిపెట్టడం లాంటిది. నాగార్జున సాగర్ నిర్మాణ దశ గురించి అ, ఆ లు గూడా తెలియని కుహనా మేధావుల వ్యాసాలు పత్రికలలో చదివి ఈ తరం వారు నిజమని నమ్మే ప్రమాదం గూడా వుంది.

అందుకే నాగార్జున సాగర్ నిర్మాణంలో చేసిన ఖర్చుల పట్టిక

| | | రూ॥ లక్షల్లో |
|---|---|---|
| 1955-56 | - | 106-80 |
| 1956-57 | - | 354-73 |
| 1957-58 | - | 745-11 |
| 1958-59 | - | 853-04 |
| 1959-60 | - | 857-95 |
| 1960-61 | - | 999-50 |
| 1961-62 | - | 999-51 |
| 1962-63 | - | 1000-00 |
| 1963-64 | - | 1100-00 |
| 1964-65 | - | 1400-00 |
| 1965-66 | - | 2000-00 |
| 1966-67 | - | 1650-00 |
| 1967-68 | - | 1202-21 |
| | **మొత్తం** | **13,269-46** |

నాగార్జునసాగర్ కాలువలలోకి నీళ్ళు పారే నాటికి డ్యామ్, లెఫ్ట్, రైట్ కెనాల్స్ మొత్తానికి అయిన ఖర్చు 132 కోట్లయితే, కాంట్రాక్టర్లు కొన్ని వందల కోట్లు ఎట్లా తింటారో, కుహనా మేధావులు చెప్పాలి.

నాగార్జున సాగర్‌కి వచ్చి కాంట్రాక్టులు చేసి లాభాలతో బైట పడిన వారేకాక, నష్టపడి సర్వస్వం కోల్పోయిన వారు గూడా వున్నారు. పెట్టుబడి కోసం వూళ్లల్లో పటేళ్ళ దగ్గర వడ్డీకి డబ్బు తెచ్చి పనులు చేసినవారు వున్నారు.

దాదాపు అర్ధశతాబ్దిగా లక్షల ఎకరాలకు పంటనీరిస్తూ, ప్రతి సంవత్సరం ఇరవై వేల కోట్ల రూపాయలు రైతులకు ఆదాయాన్ని తెచ్చిపెడుతూ, విద్యుత్ ఉత్పత్తి చేసి వెలుగులు పంచుతూన్న నాగార్జునసాగర్ ఆంధ్రుల అన్నపూర్ణ.

అప్పటి నిర్మాణంలో పాల్గొన్న వారిని స్మరించుకోవడం మాని బురదజల్లాలని చూడడం కుసంస్కారం. నాగార్జునసాగర్ నిర్మాణంలో పాల్గొన్న ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, కాంట్రాక్టర్లు, ఉద్యోగులు ఇప్పటికీ కొందరు జీవించే వున్నారు. వీలైనంత వరకు వారి మధుర స్మృతులు సేకరించి ప్రచురించడం జరిగింది. కాని అనుకున్న దానిలో నాలుగోవంతు గూడా సేకరించలేకపోయారన్న అసంతృప్తి వుంది. చాలా మంది ప్రముఖుల అడ్రసులు తెలియకపోవడం, కలుసుకున్న వారు రాయలేని పరిస్థితి గూడా ఉంది.

నాగార్జున సాగర్ నిర్మాణంలోనే గాక కళా, సాంస్కృతిక రంగాలలో ఎంతో కృషి చేసిన నటులు, కవులు, రచయితులు, కళాకారులు తమ మధుర స్మృతులు పంపించవలసిందిగా మనవి. మలి ముద్రణలో అవి చోటు చేసుకునే అవకాశం వుంటుంది.

గడచిన చరిత్ర నిక్షిప్తపరచి ముందు తరాలకు అందించడం మన కనీస కర్తవ్యం.

10, డిసెంబర్, 2011

**– సి.హెచ్. శివరామ ప్రసాద్**

సంపాదకుడు


***రచనలు పంపవలసిన చిరునామా***

**సి.హెచ్. శివరామ ప్రసాద్,**

సూపరింటెండెంట్ (రిటైర్డ్)

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

స్వగృహ అపార్ట్‌మెంట్, 'సి' బ్లాక్, జి–2,

భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి,

హైదరాబాద్ – 500 072

సెల్ : 9390085292

# విషయసూచిక


1. అపర భగీరథుడు ముక్త్యాలరాజా ప్రసాద్ 01
2. నవభారత భగీరథుడు (ముక్త్యాలరాజా) శ్రీ రాజావాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వరప్రసాద్ 03
3. నాగార్జున సాగర్ డ్యాముకు నిజమైన పునాది రాయి శ్రీ కన్నయ్య 09
   – ఆచార్య ఎన్.జి.రంగా
4. అఖిలాంధ్ర ప్రజల మహోద్యమం ద్వారా సంప్రాప్తించిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు 11
   – ఆచార్య ఎన్.జి.రంగా
5. నీవు పెట్టిన దీపమే – శ్రీ నార్ల వెంకటేశ్వరరావు 16
6. నాగార్జున సాగరం – సౌందర్యనందనం – చెరుకూరి వీరయ్య, నీటిపారుదలరంగ నిపుణులు 18
7. నాగార్జున సాగరం – శ్రీ అల్లు వెంకట అప్పారావు, చీఫ్ ఇంజనీర్ (రిటైర్డ్) 23
8. **Letter from an Engineer Laurate** -A.P. Ranganadha Swamy 38
9. **River Krishna** - C.L.N. Sastry & B. Rama Krishana Das 38
10. **A Day at Dam** - G. Vallabha Ram, B.Sc., B.E., 44
11. **Commentary on the Construction of Nagarjunasagar Dam**
    - M. Gopal Rao, A.M.I.E 47
12. **Control of Erosion Spil-Way by Belowenergy Nagarjunasagar Dissipation**
    - C.L.N. Sastry & B. Rama Krishana Das 48
13. **The Nagarjunasagar Project** - Dr. K.L. Rao 51
14. నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణంలో చారిత్రక ఘట్టాలు 54
15. నాగార్జున సాగర్ డ్యామ్ ప్రమాదాలు నిర్మాణ కాలంలో ప్రాణాలు అర్పించిన ఇంజనీర్లు, కార్మికులు 55
16. నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో మునిగిపోయిన గ్రామాలు – 44 58
17. నాగార్జున సాగర్ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించిన ఇంజనీర్లు 64
18. నాగార్జున సాగర్ నిర్మించిన ప్రముఖ కాంట్రాక్టర్లు 74
19. **Sweet Memories of Nagarjunasagar Dam**- Dr. S. Aruna, Ex-Health Minister 77
20. నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణం నా జ్ఞాపకాలు – తోట కృష్ణారావు 81

21. డ్యామ్ నిర్మాణంలో చెమటోడ్చి పనిచేయడం నాకు గర్వకారణం
– సుదాబత్తుల ప్రసాదరావు 85
22. నాగార్జున సాగర్ స్వర్ణోత్సవాలు – భైరపనేని సూర్యనారాయణ 87
23. అరుదైన కథకుడు శ్రీ దుత్తా దుర్గాప్రసాద్ 91
24. కూలిన వంతెన 92
25. షిఫ్ట్ మారింది – దుత్తా దుర్గాప్రసాద్ 100
26. ఎదలో మధురిమలు – గిడుగు రాజేశ్వరరావు 109
27. సాగర్‌లో సాహిత్యయాత్ర – సి.హెచ్. శివరామ ప్రసాద్ (వాణిశ్రీ) 113
28. నాగార్జున కొండ – డా॥ సముద్రాల ఆంజనేయులు 121
29. విజయపురిలో విజయసాహితి – వై ఆగస్టీన్ 123
30. సాహిత్య సాగరం – నాగార్జున సాగరం – కె.బి. కృష్ణ 126
31. నా బాల్యము, విద్యాభ్యాసము – వై. బ్రహ్మానందరెడ్డి 130
32. సంతోషాన్ని పంచే సాగర్ – డాక్టర్ బోయ జంగయ్య 132
33. లలితకళల సమన్వయ ఆర్తి అతడు కొండిపర్తి – సుదర్శన్ 135
34. ఆచార్య నాగార్జునుడు తెలుగువాడు – రాథామనోహరన్ 138
35. నాగార్జున కొండ చారిత్రకాంశములు – విద్యాధర్ 141
36. నాగార్జునా నమోస్తు – కొండవీటి వెంకటకవి 143
37. శతాబ్దాల నిశ్శబ్దం తర్వాత – జి. గోపరాజు 146
38. టపాసు పేలింది – దుత్తా బాబూరావు 147
39. ఓ స్వగతం సాక్షిగా... కథ – వడలి రాధాకృష్ణ 148
40. నా సాగర్ మధుర స్మృతులు
– వై.వి. సత్యనారాయణరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (రిటైర్డ్) 151

# అపర భగీరథుడు ముక్త్యాల రాజా ప్రసాద్

బీళ్ళలో బంగారం పండించాలని తపనపడి పులిచింతల ప్రాజెక్టుకోసం అహరహం శ్రమించి, తుదకు 'సాగర్' ను సాదించిన భగీరథుడు ప్రాజెక్టుల ప్రసాద్. ప్రపంచనదీలోయ ప్రాజెక్టులలో ప్రతిష్టాత్మకమైన ఆధునిక దేవాలయంలా అభివర్ణించిన నాగార్జునసాగర్ ఆంధ్రప్రదేశ్‌లో అవతరించటానికి ముక్త్యాల సంస్థాన జమీందారు రాజా వాసిరెడ్డి రామ్‌గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ చేసిన భగీరథ యత్నం చారిత్రాత్మకమైనది. పావన కృష్ణానది ఒడ్డున ముక్త్యాల సంస్థానం చారిత్రక ప్రసిద్ధమైనది. ముక్త్యాల రాజా మహేశ్వర ప్రసాద్ నాగార్జునసాగర్‌కు ముందు పులిచింతల ప్రాజెక్టు కోసం శ్రమించారు. సాగర్‌సాధనకు ఆయన చేసిన నిస్వార్ధమైన సేవను బట్టి ప్రాజెక్టుల ప్రసాద్ అని పిలిచేవారు. ఇంటిల్లిపాదీ పదిమందిని సంప్రదించి, బంధు బలగంతో మంతనాలు జరిపి కార్యవాదులతో, కార్యవేదులతో చర్చించి లక్షలాది రూపాయలు సొంతడబ్బు వెచ్చించి కోట్లాది తెలుగు తరాలు సుఖమయ జీవనం సాగించటానికి ప్రత్యక్షంగా దోహదం చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు రాజాగారి మేధా సంపత్తికి, నిస్వార్ధ ప్రవృత్తికి తుల లేని, వెల లేని నిదర్శనం. నిరుపమానమైన వీరి కృషిలో పండిట్ నెహ్రూ, డాక్టర్ ఖోస్లా వంటి పెద్దల సౌహార్ధం, గోపాలాచార్యులు, జాఫర్ అలీ వంటి సాంకేతిక నిపుణుల సమాలోచనలు, కె.ఎల్.రావు, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి దీక్షాదక్షుల తోడ్పాటు, మోటూరి సత్యనారాయణ, నార్ల వెంకటేశ్వరరావు వంటి మేధావుల సహకారాలు వారికి పెట్టని గోడల్లా నిలిచాయి. పులిచింతల ప్రాజెక్టు కోసం రాజా చేసిన ప్రయత్నం తుదకు సాగర్ సాధనకు దారితీసింది. 1951 నాటికి పులిచింతల నిర్మాణం ఖర్చు రూ.18 కోట్ల దాకా అవుతుందని, పైగా మూడు, నాలుగు సంవత్సరాల్లో దీనిని పూర్తి చేయవచ్చునని, దీనివల్ల కొత్త సాగుకు నీరు, కృష్ణా డెల్టా భూములకు రెండోపంట నీరు లభిస్తుందనే అంశాలను ప్రభుత్వమునకు నొక్కిచెప్పారు. 1908లో 2000 పుటలతో ప్రచురితమైన ప్రాజెక్టు డిజైన్ రిపోర్టు కోసం ఆయన ప్రభుత్వ కార్యాలయాలన్నీ గాలించారు. అయితే, ఆ రోజుల్లో ఏ కొత్త విషయముపై రిపోర్టు వెలువడినా అది జిల్లా కలెక్టర్ల, లైబ్రరీలకు పంపే ఆచారం ఉందని తెలుసుకుని ఆయన అన్ని జిల్లా కలెక్టర్ల ఆఫీసుల్లో వెతికించారు. చివరకు అది అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దొరికింది. వ్యయప్రయాసలకోర్చి దానిని సంపాదించి, సుప్రసిద్ధ ఇంజనీరు డాక్టరు కె.ఎల్.రావుకు ఇచ్చారు. పులిచింతల కేవలం కృష్ణాజిల్లాకే ఉపయోగం అంటూ, చిన్న ప్రాజెక్టుగా పరిగణించి, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ప్రాధాన్యతనిచ్చేదేముందంటూ అప్పటి ప్లానింగ్ కమీషనర్ పులిచింతల ప్రాజెక్టును కొట్టివేశారు. దీంతో పులిచింతల కంటే ఎక్కువ లాభాలు కలిగే నందికొండ ప్రాజెక్టుపై రాజా దృష్టి సారించారు. కృష్ణా తీరవాసుల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేశారు. చల్లపల్లి రాజా శివరామ ప్రసాద్ అధ్యక్షులుగా, జంధ్యాల వెంకట సోమయాజులు కార్యదర్శిగా, పర్వతనేని బ్రహ్మయ్య కోశాధికారిగా, రామకృష్ణ ప్రసాద్, చెరుకూరి రామనాధబాబు తదితరులు కార్యకర్తలుగా వ్యవహరించారు. కె.ఎల్.రావు దీనికి అండగా ఉండి సమర్ధించారు. పేటలో ఈ సంఘం సమావేశమై నందికొండ ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను నొక్కి చెప్పింది. కృష్ణా తీరవాసుల సంక్షేమ సంఘం బహిరంగ సభలు నిర్వహించి, పత్రికల్లో ప్రకటనలిచ్చి, లేఖలు ప్రచురించింది. ప్రజాభిప్రాయాలు సేకరించింది. ప్రభుత్వానికి మహాజర్ల మీద మహాజర్లు పంపారు. ఈ విషయమై వావిలాల ఢిల్లీ వెళ్ళి అప్పటి ప్రాజెక్టుల మంత్రి గుల్జార్‌లాల్ నందాను కలుసుకున్నప్పుడు ఆయన ఒక గది నిండా ఉన్న టెలిగ్రాములను చూపిస్తూ, 'మీ వాళ్ళు నందికొండ ప్రాజెక్టు కోరుతూ పంపినవి' అని చెప్పి విస్మయం వ్యక్తం చేశారు. దీన్నిబట్టి ఇంతటి ప్రజా చైతన్యం వెనుక ఉన్న రాజా వారి సంకల్పబలం ఎటువంటిదో స్పష్టమవుతుంది. సాగర్ ప్రాజెక్టు స్థలంలో లోతైన కనుమ ఉండటం వల్ల ఎత్తయిన ఆనకట్ట నిర్మించటంతో అపారమైన జలవిద్యుత్ లభిస్తుందని, ఎడమవైపు కాల్వ గోదావరి దాకా పొడిగించవచ్చునని, దీని కింద తెలంగాణాలో రూ.10 లక్షల ఎకరాలు, ఆంధ్రాలో 18 1/2 లక్షల ఎకరాలు సాగు

కావటం, కుడి గట్టు కాల్వకింద రిజర్వాయర్ నిర్మాణంతో 70 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుందంటే దాదాపుగా మొత్తం కోటి ఎకరాలకు సాగునీరు అంది, సస్యశ్యామలం అవుతుందని తెలుసుకుని, రాజావారు పడిన ఆనందానికి అవధుల్లేవు. ఎలాగైనా నందికొండ ప్రాజెక్టును సాధించాలనే ధృఢ దీక్షలతో అనేక మంది ప్రభుత్వాధికారులను, అతిరథ మహారథులను కలుసుకున్నారు. వారిలో చాలామంది ఆయనను నిరుత్సాహపరిచారు. ఈ విషయంలో ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. చేదు అనుభవాలు మిగిలాయి. కొందరు పెద్ద మనుషులు "నందికొండా? పందికొండా?" అని అవహేళన చేశారు.

అయినా, ధీరులు కాబట్టి వీరు తమ ధ్యేయాన్ని వీడకుండా శ్రమించి సాధించారు. మైసూరు ప్రభుత్వంలో రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీరు నరసింహయ్యను, రిటైర్డ్ పి.డబ్ల్యు.డి. ఇంజనీరు జి.గోపాలాచార్యులను ఇందుకు సంబంధించిన ప్లానులు, అంచనాలు రూపొందించటానికి నియమించుకున్నారు. తన జేబు నుండి వీరికి నెల జీతాలు చెల్లించేవారు. తుదకు అప్పటి గవర్నర్ త్రివేది సాగర్ ప్రాజెక్టు వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతో చర్చించారు. చర్చలు ఫలించాయి. 1954 డిసెంబరు 17న గవర్నర్ దీని నిర్మాణ నిర్ణయాన్ని ప్రకటించారు. ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు డ్యాం నిర్మాణానికి చేతులు కలిపాయి. నిజాయితీతో కూడిన రాజాగారి కృషి సఫలీకృతమైంది. ప్రజా ఉద్యమం జయించింది. 1955, డిసెంబరు 10న ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ప్రపంచంలోకెల్లా ఇది అతి ఎత్తు, పొడవైన రాతి ఆనకట్ట. దీని నిర్మాణం రెండు దశలుగా చేపట్టారు. పని జరుగుతున్నంత కాలం రాజాగారు తన సతీమణి రామలక్ష్మమ్మతో కలిసి క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుండేవారు. చివరకు ఆయన కల ఫలించి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయింది. 1967 ఆగస్టు 4న ఈ ప్రాజెక్టు నీటిని పొలాలకు మళ్ళించారు. పుచ్చలపల్లి సుందరయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వంటి కమ్యూనిస్టు నాయకులు సైతం రాజాగారి సమసమాజ భావనను సర్వమానవ సమానతను కొనియాడటం విశేషం.

1972, ఆగస్టు 28వ తేదీ రాత్రి 8.30 గంటలకు మద్రాసులో రాజాగారు గుండెపోటుతో కన్ను మూశారు. 56 ఏళ్ళకే జీవితం ముగించారు. అంతేకాదు, వృద్ధురాలైన తల్లి జీవించి ఉండగానే ఆమె కళ్ళెదుటే కన్నుమూసి శోక సముద్రంలో వదలి వెళ్ళారు. ఆయన మరణం అప్పట్లో జాతికి తీరని లోటు. ఆయన అమరజీవి. నాగార్జునసాగర్ డ్యామ్ నిలిచి ఉన్నంతవరకు ఆయన ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారు.



డ్యాము పని జరుగుతున్న దృశ్యం

# నవభారత భగీరథుడు

**శ్రీ రాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ (ముక్త్యాల రాజా)**

ఆదర్శ పురుషులైన రాజవంశీయులలో వాసిరెడ్డి వారు వాసికెక్కినవారు, వారిలో ముక్త్యాల ప్రభువులు ప్రముఖంగా చెప్పుకోదగినవారు.

ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి, నిరంతరం వారి అభివృద్ధినే ఆశించి, అందుకు ఎనలేని కృషిచేసి సౌమ్యవాదంతో సమసమాజ ధ్యేయాన్ని ప్రకటించిన ప్రభువులు ముక్త్యాల సంస్థానాధిపతులు. వారిలో చివరి ప్రభువులు రాజా వాసిరెడ్డి రామగోపాల కృష్ణ మహేశ్వర ప్రసాద్‌గారు. వీరి జననం 1917 కృష్ణాజిల్లా నందిగామ తాలూకా ముక్త్యాలలో జరిగినది.

వినయం, వద్యానం, సచ్చీలం, మానవీయ దృక్పథం గల వీరు సామాజిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక ధార్మికాది రంగాలలో విశేషమైన కృషి చేసి తమదైన ఒక స్థానాన్ని ఏర్పరచుకొన్నారు. ముక్త్యాల సంస్థానం, చుట్టుప్రక్కల ప్రజలకు వీరుచేసిన సేవ నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణంలో వీరు నిర్వహించిన పాత్ర రాజకీయాలలో వీరు నిర్వహించిన తీరు సాహితీరంగంలో వీరు వెలార్చిన సౌరు, వీరి వ్యక్తిత్వాన్ని. దాతృత్వాన్ని, నిస్వార్ధ సేవ పరాయణతను చాటుతాయి. వాసిరెడ్డి కులదీపకులలో మణిదీపమై, ముక్త్యాల సంస్థానాధిపతుల యశోధీధితులను దశదిశల ఇనుమడింపజేసి ముక్త్యాల దీపమై వెలిగిన వారు రాజా వాసిరెడ్డి రామ గోపాల కృష్ణ మహేశ్వర ప్రసాద్‌గారు. తమ తండ్రి గారైన చంద్ర మౌళీశ్వర ప్రసాద్ గారి పిదప పదవిలోకి వచ్చిన వీరు ముక్త్యాల ప్రభువులలో చివరివారు. వీరిని సంస్థానములోని ప్రజలంతా "కుమారా రాజాగారు" అని పిలిచేవారు. సామాజిక రంగంలో "రాజాగారు"గా, ఇటు సాహిత్య రంగంలో "ముక్త్యాల రాజాగారు"గా అటు రాజకీయ రంగంలో "వి.ఆర్.జె.కె.యమ్.ప్రసాద్‌గారు" గా మరోప్రక్క "ప్రాజెక్టుల ప్రసాదు గారు" గా గుర్తింపును పొందారు.

**నదీజలాలు :**

దేశ స్వాతంత్ర్యానంతరం పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆ తరువాత భాషా ప్రాతిపదికపై రాష్ట్ర విభజన జరిగింది. దీనికి ముందు ఆంధ్ర రాష్ట్రం ఉమ్మడి మదరాసు రాష్ట్రంగా ఉండేది.

అయితే ఆయా రాష్ట్రాలలో ఉన్న నదీనదాల వంటి ప్రకృతి వనరులను పరిపుష్టం చేసి ప్రతి ప్రాంతాన్ని వ్యావసాయకంగా, పారిశ్రామికంగా పురోగమింపజేయవలసిన బాధ్యత, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించి, వాటి అమలుకై తీసుకొనే తుది నిర్ణయంపై అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సుకై కేంద్ర ప్రభుత్వానికి ఉండేది.

అట్లా కేంద్ర ప్రభుత్వం రూపుదిద్ది అమలు పరచవలసి ఉన్న పంచవర్ష ప్రణాళికలలో ప్రాజెక్టుల నిర్మాణం అన్నది భారీ ఎత్తున చేపట్టబడే కార్యక్రమం, వీటి ద్వారా నీటి కొరత తీరడం, పంట భూములకు నీరు, విద్యుచ్ఛక్తి, ఉత్పాదన వంటి అనేక లాభాలు ఉన్నాయి.

ప్రపంచ నదీలోయ ప్రాజెక్టులలో ప్రతిష్ఠాత్మకమైన, ఆధునిక దేవాలయముగా అభివర్ణించబడిన నాగార్జున సాగర్ ఆంధ్రప్రదేశములో అవతరించడానికి రాజాగారు చేసిన భగీరథ ప్రయత్నం చరిత్రాత్మకమైనది. నాగార్జునసాగర్ కంటే పూర్వము పులిచింతల ప్రాజెక్టుకోసం వీరు విశేషమైన కృషి చేశారు. ప్రాజెక్టుల ఆవిర్భావం కోసం వీరు చేసిన నిస్వార్ధమైన సేవను బట్టే వీరిని అందరూ "ప్రాజెక్టుల ప్రసాద్" అని పిలిచేవారు.

ఈ నదీ జలాలను మనతోపాటు పొరుగు రాష్ట్రాలవారూ వాడుకునే హక్కు ఉన్నప్పటికీ అది మన తరువాతే. మనల్ని కాదని, పక్కవారు పట్టుకెళ్ళిపోవడం అన్యాయమే. సరిగ్గా ఇదే పరిస్థితి 1951లో తలెత్తింది. అప్పుడు ఈ అన్యాయాన్ని ప్రతిఘటించడానికి జనశక్తిని సంఘటితపరచి రాజాగారు ఉద్యమించారు.

**పులిచింతల :**

1908లో కల్నల్ ఎల్లిస్, కల్నల్ సి.టి.మాల్లింగ్స్ అనే ఇద్దరు బ్రిటీషు ఇంజనీర్లు విజయవాడకి 40 మైళ్ళ దూరంలో కృష్ణానదిపై ఒక ప్రాజెక్టు కట్టే వీలుందని కనుగొన్నారు. దీనికి డిజైను వేసి, రిపోర్టు కూడా తయారు చేశారు. ఇది మూడు పెద్ద సంపుటాలలో దాదాపు 2000 పుటల దాకా అప్పట్లో ప్రచురితమైంది. ఎందువల్లనో గానీ దీని నిర్మాణ కార్యక్రమం అప్పట్లో చేపట్టడం జరగలేదు.

అయితే దాని నిర్మాణాన్ని ఇప్పుడు చేపట్టాలని రాజాగారు పట్టుబట్టారు. దానివల్ల నందిగామ, విజయవాడలకు అవతలివైపున సత్తెనపల్లి, గుంటూరులకు ఇవతలివైపున ఉండే డెల్టా భూములకు , ఆయకట్టు భూములకు స్థిరంగా నీరు లభిస్తుందని, రైతులకు సదుపాయం కలుగుతుందనీ రాజాగారు భావించారు. అందుకే “40 ఏళ్ళనాటి రిపోర్టును” అనేక ప్రయాసలనొనరించి అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీసు నుంచి వెదికి వెలికి తీయించి దాన్ని సుప్రసిద్ధ ఇంజనీరు డా॥కె.ఎల్.రావుగారికి ఇచ్చి ప్రభుత్వం చేత దీనిని పునఃపరిశీలించాలని తీవ్రంగా ప్రయత్నించారు మన ప్రాజెక్టుల ప్రసాద్‌గారు. అంతటితో తమ పని అయిపోయిందని ఊరుకోక పులిచింతల ప్రాజెక్టు ఆవిర్భావానికి, కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుల ఆపుదలకు ప్రజలను ఏకంచేసి ఆందోళనను లేవదీయాలని పూనుకున్నారు. ఇందుకు కావలసిన చాలా డబ్బును తన సొంత ఎస్టేటు పైకము నుండి ఇందుకోసం ఖర్చు పెట్టారు.

కార్యరంగంలోకి దూకి కరపత్రాలు అచ్చువేయించి ప్రజల్లోకి వెదజల్లారు. రోజుకు 30 గ్రామాల దాకా పర్యటించి ప్రజలకు విషయాన్ని వివరించి, తమ ఉపన్యాసాల ద్వారా వారిని ఉత్తేజపరిచారు. ఈ ప్రస్థానంలో 9 జిల్లాలు 38 వేల మైళ్ళు ప్రయాణం సాగించారు. మారుమూల పల్లెటూళ్ళు, కుగ్రామాలకు కాలినడకన వెళ్ళి ప్రజలను వెన్ను తట్టి లేపారు. వారు ఆదరంతో అందించే ఆతిథ్యాన్ని ఆ పాకలలోనే, పూరి గుడిసెలలోనే వారిలో ఒకరుగా మెలిగి స్వీకరించేవారు. ఈ ఉద్యమంలో రాజాగారికి తోడుగా ముళ్ళపూడి రామనాథం, ఏటూరి సీతాపతి, వారణాసి జ్వాలా నరసింహం, చొప్పెర వెంకటప్పుడు మొదలగు వారు అనుసరించారు. పులిచింతల విషయంలో వీరు “అన్నపూర్ణమ్మ మన పులిచింతలమ్మ” అనే కవితను కూడా వ్రాశారు. ప్రజల నుంచి సంతకాలు సేకరించి మహజరులను తయారు చేయించారు. వాటన్నింటిని పోస్టులో కేంద్ర ప్రభుత్వానికి పంపే దాకా భోజనం చేయకూడదని భీష్మించుకుర్చున్నారు. మోటూరి సత్యన్నారాయణగారు కూడా కృష్ణా పెన్నార్ నిర్మాణం జరిగితే ఆంధ్ర ప్రజానీకానికి జరిగే అన్యాయాన్ని గూర్చి వివరిస్తూ “హెచ్చరిక” పేరిట ఒక లఘువివరణికను ప్రకటించి పంచి పెట్టారు.

పులిచింతల ఆందోళనలో రాజాగారికి డాక్టర్ కె.యల్.రావుగారితోపాటు మోటూరి, ఆచార్య రంగా, వావిలాల, నార్ల, నాగినేని, గొట్టిపాటి ప్రభృతులు సహకరించారు. అయినప్పటికీ ప్లానింగ్ కమీషన్ పులిచింతల చిన్న ప్రాజెక్టని కొట్టి పారేసింది. అందుకు ప్రత్యామ్నాయంగా మరో ప్రాజెక్టుకు పథకం రూపొందించడమూ చేయాలని, ఆలోచన చేయాలనే అంకురార్పణయే నందికొండ ప్రాజెక్టు (నాగార్జున సాగర్ ప్రాజెక్టు).

**నందికొండ అన్వేషణ :**

పులిచింతల కంటే ఎక్కువగా లాభాలు కలిగే ఈ నందికొండ ప్రాజెక్టుపై దృష్టిని కేంద్రీకరించారు. ఈ నందికొండ నైసర్గిక స్వరూప స్వభావాలను తెలుసుకోవడానికి రాజాగారు ఉద్యుక్తులయ్యారు. దీనివల్ల ఫలితాలెటువంటివో, నిర్మాణానికి అయ్యే వ్యయం ఎంతో తెలుసుకోవాలనుకున్నారు.

అందుకే స్థలాన్వేషణకు బయలుదేరారు వారు. ఈ ఘట్టం వీరి జీవితంలో ప్రముఖంగా చెప్పుకోతగినది. రోజుల తరబడి ఎండలోపడి రాత్రింబవళ్ళు అడవుల్లో, కొండల్లో, కోనల్లో ప్రయాణం చేశారు. ఈ ప్రయాణంలో కె.ఎల్.రావు, వావిలాల గోపాలకృష్ణయ్య, నరసింహయ్య, పిల్లలమఱ్ఱి వంటి వారెందరో వీరిని అనుసరించారు. కార్లలో బయలుదేరినప్పటికీ కారు వెళ్ళలేని చోటులో దిగి కాలినడకన వెళ్ళేవారు. అట్లాంటప్పుడు డ్రైవర్‌కు కొంత డబ్బిచ్చి అక్కడే ఉండమని తాము ముందుకు సాగిపోయేవారు. ఒక్కొక్కప్పుడు వారు వెళ్ళేందుకు వీలుగా రాళ్ళు రప్పలు తొలగించుకొని మార్గాన్ని సుగమం చేసుకుంటూ వెళ్ళేవారు. ఆ ప్రాంతంలోని బెల్లంకొండ వారిపాలెంలోని ప్రజలు ముఖ్యంగా తలగుడ్డ అంతయ్య ఇందులో ఎంతగానో తోడ్పడ్డారు.

అసలు వీరు అడవిలో ప్రవేశించే ముందు కాపలావాడు అడ్డుపడి వీరేదో అడవిని నరుక్కుపోవడానికి వచ్చిన వాళ్ళుగా అనుమానించాడు. కానీ వీళ్ళ దగ్గర ఎటువంటి ఆయుధ పరికరాలు లేకపోవడంతో, పైగా రాజాగారి ఠీవి, విగ్రహం చూసి వాడు పక్కకు తప్పుకొని దారి ఇచ్చాడు.

ఈ సాహసయాత్రలో వీరి స్థానికుడు గుఱ్ఱం మల్లయ్య అనే ఉపాధ్యాయుడు తోడుగా ఉండి ముందుకు దారిచూపిస్తూ తీసుకొని వెళ్ళాడు. కాలినడకన సాగిసాగి ఎత్తిపోతల దగ్గరికి చేరగానే రాజాగారికి బాగా దాహం వేసింది. అక్కడ ఆకు దొన్నెలలో నీళ్ళు తెచ్చేలోగా అవి కారిపోయి కొద్దిగానే మిగిలి ఉండేవి. వాటితోనే పెదవులు తడుపుకునేవారు. దీనిని కె.ఎల్.రావుగారు తమ క్యూసెక్స్ క్యాండిడేట్ గ్రంథం (Cusecs Candidate) (పుట నెం.35) లో పేర్కొన్నారు. రాజాగారు ఒకచోట శోషవచ్చి పడిపోయారని కూడా వావిలాల గారు అంటుంటారు. మోటూరి వారు కూడా దీనిని గురించి రాశారు.

అట్లా ఆ మహదారణ్యాలలో కాళ్ళు బొబ్బలు కట్టేలా నడిచి రాత్రి సమయానికి అడవి దాటి ఒక డొంకకు చేరుకున్నారు. అక్కడ కొంతసేపు విశ్రమించి, వెంట తెచ్చిన పళ్ళు, పదార్థాలను తమ అనుయాయులకు పంచిపెట్టారు. అనంతరం అక్కడే పచ్చిక మీద పడుకున్నారు. మర్నాడు తెల్లవారుఝూమునే లేచి మళ్ళీ ప్రయాణం సాగించారు.

అక్కడక్కడా కొన్ని ప్రదేశాలకు చెట్లకు ఉట్లు కట్టుకొని ఆ నీడలలో కాపురం చేసే లంబాడీలు, ఎరుకలు, కొండజాతువీల వాళ్ళు తటస్థపడ్డారు. వచ్చీరాని మాటలతో, తెలిసీతెలియని సంజ్ఞలతో వాళ్ళు చెప్పే విషయాలను బట్టి ముమ్ముందుకు సాగారు. రోహిణీ కార్తె ఎండ. రాతి ప్రదేశం, బహుదూరం వెళ్ళారు. మధ్యాహ్నానికి బారులు తీరినట్లున్న కొండల దగ్గరకు చేరారు. అక్కడే ఆశాజ్యోతిలా నందికొండ ప్రదేశం కనిపించింది. ఆనందం కలిగింది. అక్కడైతే పెద్ద జలాశయం కట్టవచ్చు కానీ ఆ నీటిని భూభాగంలోకి మళ్ళించాలంటే చుట్టూరా రాతికొండలే. వీటిని తొలగించడానికి కోట్లకొద్దీ డబ్బు ఖర్చవుతుంది. ఇందుకు ప్రభుత్వం ఒప్పుకోకపోవచ్చని కె.ఎల్.రావుగారు చెప్పగానే మళ్ళీ నిరాశ అలముకుంది. రాజాగారు ఎదురుగా మ్యాపు, భూతద్దం, పెన్సిల్ పెట్టుకుని భోంచేయకుండా రోజంతా ఆలోచిస్తూ ఉండిపోయారు.

మళ్ళీ ప్రయాణం. చివరకు నకరేకల్ దగ్గర సొరంగం కనిపించింది. ముందుకు సాగారు. అది మాచర్ల దగ్గర ఉన్న కల్సా ప్రాంతం. అక్కడ చక్కటి నదీలోయ ప్రాంతం కనిపించింది. “16-84-23” అక్షాంశం మీద, “79-18-47” తూర్పు రేఖాంశం మీద, కుడిగట్టు నిట్టనిలువుగా మహోన్నతంగా, ఎడమగట్టు కొంత తక్కువ ఎత్తులో, ఏటవాలుగా నదీగర్భ ప్రదేశంతో సహా అది నల్లరాతి మయంగా ఒక కట్టని ప్రాజెక్టుగా కనబడుతున్నది. ఆ సంజెకెంజాయలో ఆ నదీలోయ ప్రాంతం ఎంతో అందంగా కనిపించింది. దానిని చూడగానే రాజాగారి బృందంలోనివారు సంతోషంతో కేరింతలు పెట్టారు. వెంటతెచ్చుకున్న కెమెరాతో అవసరమనుకున్న చోట ఫోటోలు తీశారు. చీకటి పడుతోంది. ఇక మాచెర్ల నుంచి విజయవాడ చేరుకుని సూపరింటెండింగ్ ఇంజనీరు వద్దకు వెళ్ళి ఆ డ్యామ్ తాలూకు మరికొన్ని వివరాలు కోరారు. ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నందున అతను ఇవ్వడానికి నిరాకరించాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1960**

* * *